


# నవభూమి వరంగల్

అనుబంధం

17 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## 27న జరిగే రజతోత్సవ సభను

# విజయవంతం చేయండి

- కేసిఆరే తెలంగాణకు శ్రీ రామరక్ష
- బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 16** స్థానిక ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చూపిద్దాం.అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా.27 న జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయండి.జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో కేంద్రంలో సోమేశ్వర ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని,ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు.గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని అన్నారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని తెలిపారు.అధికారంలోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు.


కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు.

ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ కేటీఆర్ మాత్రమే తెలిపారు.తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కామాఖ్య పాలి క్లినిక్ సెంటర్

# ప్రారంభించిన ఎమ్మెల్యే





## రైతు సంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పల్లగుట్టలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- చిల్పూర్ గుట్ట దేవస్థాన ఛైర్మెన్,పొట్లపల్లి.శ్రీధర్ రావు



**జనగాం నవభూమి ,ఏప్రిల్ 16** రైతుసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని చిల్పూరుగుట్ట శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం పల్లగుట్టగ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్,దూదిపాల.నరేందర్ డ్డిలతో కలిసిప్రారంభించారు. ఈసందర్భంగా పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రైతుసంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారుల మాటలు నమ్మి, వారికి అమ్మి మోసపోవద్దని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలనిఅన్నారు.ధాన్యం కొనుగోళ్లలో దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. చివరి ధాన్యం గింజ వరకు ప్రభు త్వమే కొనుగోలు చేస్తుందని,మధ్య దళారిలకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దన్నారుప్రభుత్వం అందజేస్తున్న సన్న ధాన్యానికి500 బోనసును రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు.దాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు గౌడ్, ఏవో ఎండి నజీరుద్దీన్, ఏఈఓ గుగులోత్ వినయ్ కుమార్, సీఈవో మగ్దూమ్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ గుగులోత్ ఉమ్లనాయక్, మండలఅధ్యక్షులు గడ్డమీద సురేష్, జూలు కుంట్ల శిరీష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ధార రాజు, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్,మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి,చిల్పూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసురం రాజు, నాయకు లు పోలపల్లి రంజిత్ రెడ్డి,జీడి ఆనందం,రాజు, అశోక్, సొసైటీసిబ్బందిమతిన్అలీ, రాజు,రాంప్రసాద్, కార్తీక్ మండల నాయకులు,గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన ధనసరి సూర్య



## రైతు కుటుంబాన్ని పరామర్శించిన పోదేం వీరయ్య

**యాలం నర్సింహరావు మృతి చాలా బాధాకరం**

**రైతు కుటుంబానికి అండగా ఉంటా**



**మంగపేట, ఏప్రిల్ 16(నవభూమి):** మంగపేట మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావు ఆత్మహత్యకు పాల్పడగా వారి కుటుంబ సభ్యులను బుధవారం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య పది వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు కుడుముల లక్ష్మినారాయణ, తాటి కృష్ణ, నర్సింహులు, కొమరం రాంమూర్తి , చిట్టీమల్ల సమ్మయ్య, ముకుందం, పూజారి శ్రీనివాస్,అమిలి చంద్రం, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభిగౌడ్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రిల్16** జనగామ ఆర్డీవోను జిల్లా ఆర్టీఏ మెంబర్ చిలువేరు. అభిగౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి విషయాలు ప్రజలకి అందాల్సిన సేవల గురించి చర్చించడం జరిగిందన్నారు.. ప్రభుత్వం తీసుకొచ్చిన అతి గొప్ప అవకాశం భూభారతి దానివలన ఇంతకుముందు ఉన్న ప్రభుత్వంసామాన్యప్రజలభూములను గుంజుకొని వారిని నష్ట పరిచే విదంగా ఉన్న ధరణిని రద్దు చేసి ప్రజలకి ఒక గొప్ప అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలకి అందుబాటులో ఉండేలా చూసుకొని పేద, మధ్య తరగతి ప్రజల భూసమస్యలు తీర్చేలా చూడాలన్నారు. అర్డిఓ దీనికి సానుకూలంగా స్పందించి ప్రజల సమస్యలు తీరూస్తామని తెలిపారన్నారు.. ప్రజలకి ఎటువంటి భూసమస్యలు ఉన్నా ఎక్కడైనా సమస్యలు ఏర్పడిన విషయాలను తెలప వల్సిందిగా కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అందరూ బాగుండడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.







# పుట్ట గొడుగుల్లా బెల్ట్ షాపులు

- ◆ ప్రతి గ్రామాల్లోని బెల్ట్ షాపులను లేకుండా చేస్తానన్న ప్రభుత్వ చర్యలేవీ?
- ◆ ఎక్సైజ్ అధికారులు పట్టించుకునే దాఖలు లేవు
- ◆ అమ్యామ్యాలతో అమ్ముడుపోతన్న అధికారులు

**పాలకుర్తి నవభూమి ఏప్రియల్ 16** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్ర%శీ%తో పాటు గ్రామ గ్రామాన ఎక్కడ చూసిన అడుగేసి అడుగు తీస్తే పుట్ట గొడుగుల్లాగా బెల్ట్ షాపులు.వెలుగుతున్నాయి.వీటినీ లేకుండా చేస్తామన్న ప్రభుత్వ చర్యలు కనుమరుగై పోతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తూన్నారు?అప్పుడు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు వెలిసి పేద కుటుంబాలకు చెందిన వారిని మద్యం బాబులను బానిసలుగా చేస్తూ ఆర్థికంగా అప్పుల పలు చేసింది. .ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు లేకుండా చేసి పేద కుటుంబాలను మద్యం బాబులను కాకుండా చేస్తామని చెప్పి అధికారంలోకి ప్రభుత్వం16నెలలు కావాస్తున్న కూడా ఇప్పటివరకు బెల్ట్ షాపులపై అధికారుల చర్యలు ఎక్కడ పోయినాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. .అధికారులు కాసులకు కక్కుర్తి పడుతూ అమ్ముడు పోతున్నారని విమర్శిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రభుత్వం మద్యం షాపులకు టెండర్లు పిలిచి కోట్లాది రూపాయలను దండుకున్నారు.అధి సరిపోదని అనుకుంటూ దూర ప్రాంతాల్లో ఉన్న గ్రామ గ్రామాన బెల్ట్ షాపులను అధికారుల కను సన్నలతో అడిగేసి అడుగు తీస్తే బెల్ట్ షాపులే వెలుస్తున్నాయి.వీటిపై అధికార్ల చేయలేవని అంటున్నారు మాముళ్లకు అమ్ముడు పోయినా అధికారులతోనే .గ్రామ గ్రామాన ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే వెలిసిదర్శనమి స్తున్నాయి. పుట్ట గొడుగుల్లాగా రోజు రోజున పుట్టుకొస్తున్నాయి.ప్రతిరోజూన కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించు కోవడానికి అనేక కష్ట నష్టాలతో అనేక ఇబ్బ%శీ%దులు పడుతున్నారు.ఆక్రమంలో గ్రామ గ్రామాన ఎదురు పడుతున్న బెల్ట్ షాపులోని మద్యానికి మందు బాబులు బానిసలవుతున్నారు.దీంతో మద్యం బాబులు అప్పులపాలై కుటుంబాలను పోసించుకునే పరిస్థితి.లేకుండా పోతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకొని పేద కుటుంబాలకు చెందిన వారిని మద్యం షాపులకు బానిసలు కాకుండా రక్షించి ఆదుకోగలరని ప్రజలు కోరుతున్నారు.బెల్ట్ షాపులను కాసులకు కక్కుర్తి పడుతూ బెల్ట్ షాపులను మంజూరు చేస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకో గలరని ప్రజలు కోరుతున్నారు.జిల్లాలోని పలు మండల కేంద్రాలతో పాటు పలు దూర ప్రాంతాల్లోని గ్రామ గ్రామాన కూల్ డ్రింక్స్,కిరణం, పాన్ షాప్స్,హెూటల్స్ లల్లో విచ్చల విడిగా, పుట్ట గొడుగుల్లాగా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి.వీటిపై అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దశదిన కర్మలకు హాజరైన ధనసరి సూర్య




**మంగపేట, ఏప్రిల్ 16(నవభూమి):** మంగపేట మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ జనగం రామ్ చందర్ రావుతల్లి అనసూర్యమ్మ ఇటీవలే మరణించగా వారి దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి వివాలి అర్పించారు. వారి కుటుంబానికి ప్రాఘడ సానుబూతి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా అధికార ప్రతినిధి యాణయ్య,ప్రచార కమిటి చర్మెన్ జిల్లా, పూజరి సురెంద్ర బాబు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టి హ్యూమన్ రైట్స్ చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి,నియొజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మారమ్ సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెస్సిడెంట్ చెట్టు పల్లి వెంకటేశ్వర్లు, సిద్దమ్మెట్టి వైకుంటమ్,పచ్చ శేషగిరి రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి భగవాన్ రెడ్డి,బిసి సెల్ మండల అద్యక్షులు ముత్తినెని ఆదినారయణ,మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,జిల్లా యూత్ నాయకులు అక్షిత్,బండారి లక్కి,ఎస్సి సెల్ అద్యక్షులు పల్లికొండ యాదగిరి,మేడారం ట్రస్ట్ బొర్డ్ డైరెక్టర్ రాజరత్నం మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బోడ జయరాజ్,వివిధ గ్రామాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ముకుందాం,కిరణ్, నాగార్జున,రాము,బొౌర్రయ్య,లాలయ్య, మండల నాయకులు వివిధ అనుభంద సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీ కామాఖ్య పాలి క్లినిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 16** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీ కామాఖ్య పాలీ క్లినిక్,డయాగ్నోస్టిక్ సెంటర్ ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి బుధవారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడం మాకెంతో ప్రాధాన్యం.శ్రీ కామాఖ్య పాలీ క్లినిక్,డయాగ్నోస్టిక్ సెంటర్ ద్వారా సాధారణ వైద్య సేవలతో పాటు డయాగ్నోస్టిక్ పరీక్షలు కూడా తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా లభించబోతున్నాయి. ముఖ్యంగా ప్రజలు చిన్న చిన్న సమస్యలకోసమే దూరప్రాంతాలకి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ఊరిలోనే అవసరమైన వైద్య సదుపాయాలు పొందగలుగుతారని.ఈ కేంద్రం వల్ల ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుంది.ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలు అందరికీ చేరేలా చూస్తాం అని అన్నారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ..శ్రీ కామాఖ్య పాలీ క్లినిక్, డైయాగ్నోస్టిక్ సెంటర్ గ్రామీణ ఆరోగ్య సేవల్లో ఒక పెద్ద మైలురాయిగా నిలవనుందని, ఈక్లినిక్ లో ల్యాబ్ టెస్టులు, బిపి, షుగర్, ఎక్స్‌రే, ఈసీజీ వంటి పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.అలాగే, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు కూడా ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడతాయని.ఇది ప్రైవేట్ రంగం సహకారంతో ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే గొప్ప ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ లావుడ్యా

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి**



మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పట్టణ నాయకులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 16:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం చిట్యాల చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్యా. మంజుల భాస్కర్, డైరెక్టర్లు,సొసైటీ చైర్మన్ బొబ్బలా. అశోక్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్,దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణ మూర్తి,మండల పార్టీ శ్రేణులు ఏలూరి యాకన్న,మహ్మద్ మదార్,ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి గణేష్ గౌడ్,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,యూత్ కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,గోనె అశోక్ రెడ్డి, పెనుగొండ రమేష్,సలేంద్ర శ్రీనివాస్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**మహాముత్తారం ఏప్రిల్ 16 నవభూమి:** మహాముత్తరం మండలం యామన్పల్లి గ్రామపంచాయతీలోని అంగన్వాడి కేంద్రాలలో బుధవారం రోజు పోషణ పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిపాల విశిష్టత, పౌష్టికాహారం గురించి వారికి వివరించారు. బాలింతలు, గర్భిణీలు, పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, వివిధ అంగన్వాడీ టీచర్లు రత్నం భద్రమ్మ, కుమ్మరి భాగ్య, జాడి రాజేశ్వరి–1, జాడి రాజేశ్వరి–2, ఏఎన్ఎం ఏ. మంజుల, ఆశ వర్కర్లు జాడి వెంకటమ్మ, తలారి రజిత, ఆయాలు రుతన, పద్మ, గర్భిణిలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కస్తూరి విజయం..

# పట్టుదలకు నిదర్శనం

◆ జిల్లా కలెక్టర్కు పుస్తకం అందజేత ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్16**పేద కుటుంబాలులిసాధారణవిద్యార్థులు..అసాధారణ ప్రతిభలిమారుమూల గ్రామాల నుంచి ఉద్భవించిన దృఢ సంకల్పం.అచంచలమైన అంకితభావం సుదీర్ఘ మైన, కఠినమైన సాధనలి లక్ష్యాన్నిచేరుకునేందుకు కష్టంతో ఇష్టంగాచదువుకు అంకితంఎందరో ఆడపిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు!! సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ ఆవిష్క రించిన లికస్తూరి విజయం (కేజీబీవి విద్యార్థుల విజయగాథల)లి పుస్తకాన్ని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్కు జీసీడీఓ గౌసియా బేగం, ఏపీఎం శ్రీనివాస్లు అంద జేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,2004లో నెలకొల్పిన కేజీబీవీల్లో చదువుకొని వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న 60 మంది పూర్వ విద్యార్థులను గుర్తించి, కస్తూరి విజయం అనేపేరుతో పుస్తకాన్ని సమగ్రశిక్షా, పాఠశాల విద్యాశాఖ రూపొందించింది. ఈపుస్తకంలో జిల్లాలోని వివిధ కేజీబీవీలలో చదువుకున్న ఆరుగురు పూర్వ విద్యార్థులకు చోటు దక్కడంతో వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా మరింత మంది పూర్వ విద్యార్థినుల వివరాలను సేకరించి, వారి విజయాలను ప్రస్తుత విద్యార్థినులకు తెలియజేసి, స్ఫూర్తిని కలిగించాలన్నారు. అలాగే ఆన్లైన్ లో నిర్వహిస్తున్న ఈఏపీసెట్, లాసెట్ శిక్షణ తరగతులకు విద్యార్థులు ఖచ్చితంగా హాజరు కావాలని, అలాగే పీజీసీఆర్టి తరగతులకు కూడా క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలన్నారు తద్వారా మంచి ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని, అందుకోసం వారిని ఎంతగానో ప్రోత్సహించాలని సూచించారు.జిల్లాకు చెందిన ఆరుగురు విద్యార్థుల విజయగాథలులిసంధ్య గుగులోతు, ఎంబీబీఎస్ 2వ సంవత్సరం – కొడకండ్ల పూర్వ విద్యార్థిని 2016లిజిల్లాలోని కొడకండ్ల మండలానికి సమీపంలోని హక్యా తండాకు చెందిన సంధ్య కొడకండ్లలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో అభ్యసించింది. ఆమె శాస్త్రీయ ప్రదర్శనలు, డిబేట్లు, డ్రామాలు వంటి వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారని తెలిపారు.ఆపోటీతత్వమే ఆమె భవిష్యత్ సాధనలకు పునాది వేసిందని. ఇంగ్లీష్ మీడియం అడ్డంకిగా ఉన్నా, నీట్ కోచింగ్ తీసుకొని కుటుంబం, కేజీబీవి ఉపాధ్యాయ బృందం ఇచ్చిన నైతిక మద్దతుతో, పట్టువదలకుండా ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలో నెగ్గి, మేడ్చల్లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రవేశించిందన్నారు. అందరికీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఒక చిన్న గ్రామం నుంచి వైద్య కళాశాల వరకు పడిన ఆమె అడుగులు ఎందరో యువ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు.ప్రియాంక బానోతు, వ్యవసాయ విస్తరణ అధికారి, కేజీబీవీ పాలకుర్తి పూర్వవిద్యార్థిని –2016లికేజీబీవీ పాలకుర్తి నుంచి 2016లో పదవ తరగతి ఉత్తీర్ణురాలై బయటకు వచ్చిన ప్రియాంకప్రస్తుతంజనగామపరిధిలో ఉన్న రామవరంలో వ్యవసాయ విస్తరణ ఆధికారిగా పనిచేస్తోందన్నారు.. ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహం పరీక్షలపై దృష్టి పెట్టేలా చేశాయని. మంచి గ్రేడులో ఉత్తీర్ణురాలయింది. లార్వా నుంచి అన్ని దశలను దాటుకొని సీతాకోక చిలుకగా మారేటటువంటి రూపాంతరీకరణకు ఏమాత్రం తగ్గని క్రమం పాలకుర్తి కేజీబీవీలో ప్రియాంక ప్రయాణమన్నారు, కేవలం జ్ఞానార్జనే కాక భావి జీవితానికి అవసరమైన ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఓపిక, భావ ప్రసారం,వెనుదిరగని వైఖరి వంటి నైపుణ్యాలను అందిపుచ్చుకుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారిగా తన వృత్తి జీవితంలో13,000ఎకరాలభూమి,11 గ్రామ పంచాయతీలు,32 అందాలు 5,8000 రైతులను పర్యవేక్షిస్తూ ఒక అద్భుతమైన పనిని ప్రియాంక నిర్వహిస్తోందన్నారు.యామిని పోచం సాదు, అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, కేజీబీవీ జనగాం పూర్వ విద్యార్థిని–2016లిఒరియాలో 'ఇక్కత్, గుజరాతీలో 'పటోలా' తెలుగులో 'చిటికి', శతాబ్దాలుగాచేతులతోసృష్టిస్తున్న అద్భుతం! ఈమాటనగానే వెంటనే గుర్తుకు వచ్చే ఊరు పోచంపల్లి. ఇది చేనేత కళాకారులకు, ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఇక్కత్ డిజైన్లకు పెట్టిందిపేరు. అటువంటి పోచంపల్లి చేనేత కారుల కుటుంబంనుంచి వచ్చిన యామిని, గ్రామంలో 6వ తరగతి చదువుతున్నప్పుడు, జనగామలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం గురించి విని ఈ పాఠశాలలో అడుగు పెట్టిందన్నారు..ఆమె ప్రతిరోజూ ఆంగ్ల దినపత్రికను చదివి, వార్తలను ప్రార్థన సమయంలో చదవడానికి ఉత్సుకత చూపేదని. ఆమె10వ తరగతి పరీక్షలో 9.7 గ్రేడును సాధించిన తరువాత పాలిసెట్ రాసి,మాసబ్ ట్యాంక్లోని యూనివర్సిటీ పాలిటెక్నిక్కాలేజీలో సీటుసాధించిందన్నారు ఈసెట్ ద్వారా జెఎన్టియు కూకట్ పల్లిలో బీటెక్ సాధించిందని. ఈరోజు యామిని యాక్సెంచర్ సొల్యూషన్స్లో ఒక అసోసియేట్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్. ఆమె ప్రయాణం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదన్నారు, సమాజంలోని ఆడ పిల్లలు బలమైన, స్వతంత్ర మహిళగా ఎలా రాణించాలో పరివర్తన కలిగిస్తోందన్నారు సరిత పిడుగు, సాఫ్ట్వేర్ ఇంజనీర్, కేజీబీవీ బచ్చన్నపేట పూర్వవిద్యార్థిని 2017 వరంగల్ జిల్లాలో ఉన్న బందూతాపూర్ అనే కుగ్రామం నుంచి టెక్నాలజీ ప్రపంచంలోకి అడుగిడిందని. గ్రామంలోని పాఠశాల మూసివేయగా, చదువుకోవాలనే కోరిక ఆమెను కేజీబీవీ బచ్చన్నపేటకు చేర్చిందన్నారు పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్గా వచ్చిందని.చెకుముకి వంటి రాష్ట్రస్థాయి శాస్త్రీయ ప్రతిభా పరీక్షలో పాల్గొని మెరుగైస్థానాన్ని పొందిందన్నారు. సరిత10వ తరగతి పూర్తి చేసిన తర్వాత, ఇంజనీరింగ్ డిప్లొమాను ఎంచుకుందని తరువాత ఆమె బిటెక్ డిగ్రీని కూడా పూర్తి చేసిందన్నారు. ప్రాంగణ నియామకం ద్వారా ఇప్పుడు ఆమ్డాక్స్ఐనాలోవిజయవంతమైన సాఫ్ట్ వేర్ ఇంజనీర్గా సరిత ప్రయాణం కేజీబీవీ అందించిన అవకాశాలను అంది పుచ్చుకుని, ఆవిష్కృతమైన ఫలితాలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు.లిలిఖిత బిట్ల, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, కేజీబీవీ, లింగాల ఘన్ పూర్ పూర్వ విద్యార్థిని 2020లిజిల్లాలోని లింగాల ఘన్పూర్కు చెందిన లిఖిత,ఇక్కడ ఉన్నటు వంటి కేజీబీవీలో చేరి విద్యనభ్యసించిందని తెలిపారు.18 ఏళ్ల వయసులోనే అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్గా ఉద్యోగాన్ని సాధించిందని. సమాజంలో అంతర్లీనంగా ఉన్న అడ్డంకులను బద్దలు కొట్టిందని. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఆమె ప్రయాణం భావి యువతకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు.విద్యపాము,రిలేషన్ షిప్ మేనేజర్, ఐసిఐ సిఐ బ్యాంక్, కేజీబీవీ చౌడారం పూర్వ విద్యార్థిని 2016లిజనగాం ప్రాంతంలో ఒక నేతకారుల కుటుంబంలో పుట్టి, మొదటి ఇంజనీర్గా ఎదిగిన ఆమె ప్రయాణం ప్రేరణ కలిగిస్తోందన్నారు.కేజీబీవీ చౌడారం పాఠ శాలలో చేరిందని10వ తరగతిలో 9.7/10 స్కోర్ చేసిందని. తరువాత ఇంజనీరింగ్ పూర్తిచేసి, ప్రస్తుతం ఐసిఐసిఐ బ్యాంక్ రిలేషన్ షిప్ మేనేజర్ గా పనిచేస్తోందని తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్



**మహాముత్తారం ఏప్రిల్ 16 నవభూమి:** మహాముత్తారం మండలంలోని కోనంపేట,మహాముత్తారం,పిపి స్తంభంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రములను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సోమ శాంతకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మార్క శ్రీధర్,ఏఈఓ ప్రవళిక, డైరెక్టర్ కంపె రాజయ్య, సెంటర్ ఇంచార్జిలు శ్రీనివాస్, మేడి, రైతులు మరియు హమాలీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఈఓ సంజీవరెడ్డిని సన్మానించిన కార్యాలయ సిబ్బంది



**మహాముత్తారం ఏప్రిల్ 16 నవభూమి:** మహాముత్తారం మండలంలో మండల విద్యాశాధికారిగా సేవలందించి పదవి విరమణ పొందిన పాశం సంజీవరెడ్డి దంపతులను మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన అధికారి అనే అహంభావం లేకుండా అందర్నీ కలుపుకుపోయే స్నేహశీలి, మృదు స్వభావని ఆయన మంచితనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐసి కోఆర్డినేటర్ శ్రీరామ్ రోజా, ఐఆర్పి తోర్తి శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ మంగళారపు శ్రీనివాస్, సిఆర్పిలు తోట బాపు, బాలాజీ, కవిత, శ్యామ్, మెసెంజర్ స్వరూప, ఆర్టిస్ట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షను వినియోగించుకోగలరు

### ప్రిన్సిపల్ భూక్య రవి



**మహాముత్తారం ఏప్రిల్ 16 నవభూమి:** మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు ఆదర్శ పాఠశాలలో తేదీ: 27-4-2025 రోజున ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూక్య రవి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికిగాను గత నెల 20వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10:00 నుండి 12:00 గంటల వరకు, మిగిలిన సీట్ల కోసం 7, 8, 9,10 వ తరగతిలో ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి 4:00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూక్య రవి మొబైల్ నెంబర్: 8985133040 ను సంప్రదించాలని కోరారు.

# కాక కుటుంబాన్ని విమర్శించే

## హక్కు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు లేదు

◆ కాటారం మండల మాల మహానాడు నాయకుల డిమాండ్



**కాటారం,ఏప్రిల్ 16 నవభూమి ప్రతినిధి:**మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) కుటుంబం అంటే కన్నతల్లి లాగా ఉండే కుటుంబాన్ని విమర్శించే స్థాయి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు లేదని కాటారం మండల మాల మహానాడు నాయకులు పంతకాని సడువలి, మెండ మల్లికార్జునరావు,పంతకాని లస్మయ్య,బోడ బాపు,పంతకాని చిన్న సడువలి,బాణాల మల్లేష్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం రోజున మండల కేంద్రంలో మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ.. కాక కుటుంబాన్ని విమర్శించే హక్కు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు లేదని,కాక కుటుంబానికి 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అనుభవం ఉందని,నీకు ఎమ్మెల్సీ పదవి ఇప్పించింది కాక నే కదా అని గుర్తుచేశారు. అయినా అధిష్టానం నిర్ణయం ప్రకారమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పదవులు అందిస్తారని నీవు మాట్లాడినా విమర్శలు ఎలా ఉన్నాయంటే అధిష్టానం తప్పు నిర్ణయం తీసుకున్నదని అన్నట్టుగా ఉందని అన్నారు.నీవు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కన్నా గొప్పోనివ అని ధ్వజమెత్తారు.సోయి లేని మాటలు మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. కాకాతో పోల్చుకుంటే నీవెంత నీ బతుకు ఎంత అని మండి పడ్డారు.నీవు కాంట్రాక్టర్ గా పని చేసి నాసిరకం నాణ్యతలేని పనులు చేయించి,మోసాల తో నీవు ఎది గావని నీ స్థాయి ఏమిటో మాకు తెలుసు అని అన్నారు.కాకా కుటుంబ జోలికి వస్తే సహించేది లేదని ఖబర్దార్ ప్రేమ్ సాగర్ రావు అని హెచ్చరించారు.నీవు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

# పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్16** ఇటీవల విజయా స్కానింగ్ దయాగ్నొస్టిక్ సెంటర్, జనగామపై వచ్చిన ఆరోపణలు కమిటీ విచారణ నివేదికపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య శాఖాధికారి డా.మల్లిఖార్జున్ రావు బుధవారం ఆకస్మిక తనిఖీచేశారు,విజయస్కానింగ్ దయాగ్నొ స్టిక్ సెంటర్ను ఈనెల16నుండి18వతేది వరకు మూడురోజుల పాటు మూసి వేయడంతో పాటు రూ.50,000/- (అక్షరాల యాబై వేల రూపాయలు ) జరిమానాను విధించడం జరిగినదని.ఇట్టి జరిమానాను సత్వరమే చెల్లించాలని ఆదేశించడం జరిగినదని తెలిపారు.గతంలో ఎన్నోసార్లు పత్రికా ముఖంగా మౌఖికంగా చెప్పినా కూడా స్పందించకుండా,రిజిస్ట్రేషన్ లేకుండా నడిపిస్తున్న సిటిఐకేర్,ఆప్టికల్స్ను, మూసి వేయడం జరిగినదన్నారు.అలాగే సాయి స్కానింగ్ సెంటర్ యాజమాన్యానికి ఫాం ఎఫ్కు సంబందించిన రిపోర్టులు ఇవ్వని కారణంగా నోటిసులిచ్చినా కూడా స్పందించ కుండా నడిపిస్తున్నందున సాయి స్కానింగ్ సెంటర్ను మూసివేయడం జరిగిందన్నారు ఈసందర్భంగా డా.మల్లిఖార్జున్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, నిబంధనలు అతిక్రమించినా, రిజిస్ట్రేషన్ చేసుకో కుండా నడిపించినా,డాక్టర్స్ సిబ్బంది మారిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సంబంధిత సమాచారం అందజేయాలని, లేనట్లయితే క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 ప్రకారం నడుచుకోవాలని, ఇంకా జిల్లాలో ఏవైనా రిజిస్ట్రేషన్ లేకుండా ఉన్నట్లయితే చేసు కోవాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలని, అర్హులైన డాక్టర్లు మాత్రమే స్కానింగ్ చేయాలని, స్కానింగ్ సెంటర్లో డాక్టర్లు మారినా, స్కానింగ్ మెషిన్ మారినా,ఎలాంటి మార్పులు చేర్పులున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో సమాచారమిచ్చి తగిన అనుమతులు పొందాలని లేనట్లయితే చట్టప్రకారంచర్యలు ఉంటాయని సూచించారు. ఈతనిఖీలలో డా.రవీందర్ గౌడ్, డా.కమల్ హసన్, యం.ప్రభాకర్ మాస్ మీడియా అధికారి, పి.ప్రభాకర్ లు పాల్గొన్నారు.




జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్,మల్లిఖార్జున్ రావు






# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీనుబాబు







**కాటారం,ఏప్రిల్ 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో బుధవారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళితే దన్వాడ గ్రామానికి చెందిన సోమారపు వెంకటేష్ - మౌనిక దంపతుల వివాహ వేడుకల్లో,అలాగే దన్వాడ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు తొగరి రాజేందర్ - లావణ్య దంపతుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశాడు.అనంతరం చిదినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల దంతలపెల్లి గ్రామానికి చెందిన ముత్యాల అన్విక - హరీష్ దంపతుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్, కోట రాజబాపు,చీకట్ల శ్రీకాంత్,కడారి విక్రమ్,విలాస్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు

**కాటారం,ఏప్రిల్ 16 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం దన్వాడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోడ మమత - నరేష్ దంపతుల కుమారుడు సుహాన్ కొద్ది రోజుల క్రితం ప్రమాద అవశత్తు మరణించగా విషయం తెలుసు కొన్న మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు బుధవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి సుహాన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,జక్కు మొగిలి,పంతకాని సదువలి,జక్కు శ్రావణ్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహాముత్తారం ఏప్రిల్ 16 నవభూమి:** మహాముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు పుట్టపాక రాజయ్య కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల శారద దుర్గయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మడిపల్లి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

## బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 16** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గర్వందుల మల్లేష్ మేనల్లుని కుమారుడు ప్రణయ్ బైక్ యాక్సిడెంట్ కాగా తీవ్ర గాయాలతో ఇటీవల హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకోగా,బీఆర్ ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం బాధితున్ని పరామర్శించి ధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు,యువజన నాయకులు బానోత్ మహేందర్ నాయక్, దొంతమల్ల గణేష్ లాకావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోమాసే సచిన్ జన్మదిన వేడుకలు

**మహాముత్తారం ఏప్రిల్16 నవభూమి:** నేతకాని జాతీయ యువజన అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ యూత్ లీడర్ గోమాసే సచిన్ జన్మదిన వేడుకలను మహాముత్తారం మండలానికి చెందిన సచిన్ మిత్ర బృందం (టీం సభ్యులు) ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఘనపూర్ రాయి మండలం, ఘనపూర్ గ్రామంలో కార్మిక సోదరుల మధ్యలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాన్ని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు, జిల్లా గిరిజన యువజన సంఘం అధ్యక్షుడు ఆలోత్ రూభిన్ నాయక్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం:ఎమ్మెల్యే

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 16** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మామిడాల ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మీడియాకు వివరించారు.పాలకుర్తిని అభివృద్ధి తమ ముందున్న లక్ష్యం అన్నారు.పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీపై, మా కుటుంబం పై ఓడిపోయిన ఫ్రెస్టేషన్లో ఏదేదో మాట్లాడుతున్నా ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.మీ మాయమాటలకు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మోసపోరని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే తమ ముందున్న లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,హనుమా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగని కుమారస్వామి గౌడ్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్,మండల యూత్ అధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 16** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య ముందుకు సాగుతున్నారు.మృతురాలు కత్తుల మమత కుటుంబానికి చేయూత:పాలకుర్తి మండల కేంద్రంలోని టెంపుల్ కాలనీ కి చెందిన కత్తుల మమత ఈ నెల 06 వ తేదీన అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం మమత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం,(500) ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయం అందజెసి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతురాలి భర్త అశోక్, అత్త మామలు యాకమ్మ జంపయ్య, కుటుంబ సభ్యులు లింగమ్మ. కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, పన్నీరు వెంకన్న, కొంగరి రాములు, బిజ్జాల సోమన్న, మామిండ్ల యాకయ్య , గాదెపాక భాస్కర్, యండి యాకూబ్, మౌర్య సుధాకర్, సలేంద్ర సంపత్ యాదవ్, జీడి సోమన్న, కత్తుల నరేష్ యాదవ్, కామారపు సునీల్, కడుదుల సురేష్, గడపురం భాస్కర్, గజ్జి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

